నేటి కందం- నేటికి అందం

నేరములో దోషము-ని
ర్ధారణ చేసెడి వ్యవస్థ తనరెడి గతిలో
భారత కేంద్ర ప్రభుత్వము
తీరుగ నెలకొల్పె నేటి దినమున సంస్థన్

(4-1-1972 ఫోరెన్సిక్ సంస్థ ప్రారంభమైన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటినిజం

తెలుగు దినపత్రిక

రచయితల భావ స్వేచ్ఛ
రాతలపై దాడులు
ప్రజాస్వామ్య రాజ్యానికి
పట్టవా ఈ గోడులు
హేతువాద శాస్త్రాలకు
హెచ్చరికల మూఢత్వం
ప్రమాదమే అడ్డుకుంటే
ప్రగతిశీల దృఢత్వం

చురక



-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 4-1-2025 | NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 | సంపుటి :31 | సంచిక:115 | పేజీలు:6 | వెల: రూ.1/-


## ఐఐటీలు దేశ నిర్మాణానికి వేదికలు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మెదక్, జనవరి 3:ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదు.. దేశ నిర్మాణానికి వేదికలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఐఐటీ హైదరాబాద్, కందిలో నిర్వహించిన హైదరాబాద్–ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఐఐటి హైదరాబాదులో ఇప్పటి వరకు 11,500 పరిశోధన ప్రచురణలు, 320కి పైగా పేటెంట్లు, స్టార్టప్పుల ద్వారా 1500కోట్ల ఆదాయాన్ని ఆర్జించడం గొప్ప మార్పుగా తాము చూస్తున్నామన్నారు.

ఆస్ట్రేలియా–ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ కింద మోనాష్ యూనివర్సిటీ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు కేవలం తెలంగాణకే కాదు.. భారతదేశానికే కాదు.. ప్రపంచానికే కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకార స్ఫూర్తికి అద్దం పడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పరిశోధన అన్నారు. వాటి సంబంధిత సైన్స్ ఆధార కార్యక్రమా లకు ప్రాధాన్యత ఇస్తుందని, క్లిష్టమైన ఖనిజాలు పారిశ్రామిక ముడి పదార్థాలు మాత్రమే కాదు, అవి హరిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి ఉపయోగపడతాయన్నారు. ఐఐటీల ఆలోచనలు పరిశ్రమలను పునర్ నిర్వచిస్తాయి, ఆర్థిక వ్యవస్థలను పునర్మిస్తాయన్నారు. గ్రీన్ ఎనర్జీ, స్థిరమైన టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణల్లో దేశంలో మొదటి స్థానంలో నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని తెలియజేసారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోలు హతం

హైదరాబాద్, జనవరి 3: ఛత్తీస్‌గఢ్ లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గరియాబాద్ జిల్లా ఇందగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సొర్నామల్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోలు హతమయ్యారు. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో స్థానిక పోలీసులు, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఒడిశాలోని నవరంగపూర్‌కు చెందిన సైనికులు కూడా ఆ ప్రాంతాన్ని చుట్టు ముట్టారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు నక్సలైట్లు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతం లో ఆపరేషన్ కొనసాగు తున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్‌లో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళిక

### జలమండలి అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );):రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్నఅప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయారు చేయించాలని చెప్పారు. మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మహారాష్ట్ర సీఎంను మెచ్చుకున్న శివసేన ఉద్ధవ్ టీం

ముంబై, జనవరి 3: మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌పై .. ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన వర్గం ప్రశంసలు కురిపించింది. వాస్తవానికి బీజేపీ, శివసేన మధ్య 2019లో బ్రేకప్ వచ్చిన విషయం తెలిసిందే. నక్సల్ ప్రభావిత గచ్చిరోలీ జిల్లాను స్టీల్ సిటీగా మార్చాలని ఫడ్నవీస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ ప్రాజెక్టుపై శివసేన పత్రిక సామ్నా స్పందించింది. ఫడ్నవీన్ ప్రయత్నాలను ఆ పత్రికలో ప్రశంసించారు. ఫడ్నవీస్‌ను దేవ బాబుగా పోల్చుతూ సామ్నా కథనం రాసింది. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో ఉన్న గచ్చిరోలీని ఫడ్నవీస్ విజిట్ చేశారని, అక్కడ కొత్త సంవత్సరం సందర్భంగా అభివృద్ధికి బీజం వేసినట్లు ఆ కథనంలో సామ్నా తెలిపింది. శివసేన ఎంపీ సంజయ్ రౌత్ కూడా ఫడ్నవీస్ ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు.

## ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులు టిజిఎస్‌పిలో చేరిక -డిజిపి జితేందర్

హైదరాబాద్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులు టిజిఎస్‌పిలో చేరారని డిజిపి జితేందర్ తెలిపారు. ఒకరు నిఖత్ జరీన్, మరొకరు మహమ్మద్ సిరాజ్ అని తెలిపారు. యూసఫ్‌గూడలోని బెటాలియంలో పాసింగ్ అవుట్ పరేడ్‌లో 549 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన డిజిపి జితేందర్ ప్రసంగించారు. నిఖత్, సిరాజ్ సాయంతో ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, అంతర్జాతీయ క్రీడాకారుల్ని తయారు చేసేలా టిజిఎస్‌పినితీర్చిదిద్దుతామని డిజిపి స్పష్టం చేశారు. తెలంగాణ పోలీస్ యూనిఫాం ధరించడం గర్వంగా ఉందని ప్రముఖ బాక్సర్ నిఖత్ జరీన్ తెలిపారు. పోలీస్ అవుట్ పరేడ్‌లో నిఖత్ జరీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోలీస్ ఉద్యోగం రావడంతో తన కల నెరవేరిందని, టిజిఎస్‌పిలో బాక్సింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని డిజిపి జితేందర్ చెప్పారని, బాక్సింగ్ శిక్షణ కేంద్రంలో తన వంత పాత్ర పోషిస్తామన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని నిఖత్ జరీన్ స్పష్టం చేశారు.

## రూ.44 కోట్ల అమృత్ జల పథకం.. మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి, జనవరి 3: సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో రూ.44 కోట్లతో అమృత్ జల పథకం ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రజలకు సురక్షిత నీరు అందుతుందన్నారు. శుక్రవారం అమృత్ జల పథకాన్ని మంత్రి దామోదర్ ప్రారంభించారు. అలాగే సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రూ.1కోటి 4 లక్షలతో నిర్మించిన వాణిజ్య దుకాణాల సముదాయ భవనాన్ని కూడా ఆయన ప్రారంభించారు.

మహిళలు నిర్వహించే తొలి పెట్రోల్ బంక్..

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో మహిళల చేత నిర్వహించే తొలి పెట్రోల్ బంక్ సంగారెడ్డిలో ఏర్పాటు చేసినట్లు మంత్రి దామోదర్ తెలిపారు. రూ.2 కోట్లతో ఇండియన్ ఆయిల్ సౌజన్యంలో ఏర్పాటు చేయనున్న బంకు కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘు నందన్ రావు, స్థానిక శాసనసభ్యుడు ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్లు నిర్మల జగ్గారెడ్డి, షఫీ, కలెక్టర్ క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్, జనవరి 3: జీడిమెట్ల పారిశ్రామికవాడలో శుక్రవారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దూలపల్లిలోని రిషిక కెమికల్ గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. కార్మికులు, స్థానికులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే ఆ పొగను పీల్చుకోవడంతో స్థానికులు పలువురు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది.

## మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం.. మంత్రి పొన్నం

### -సావిత్రి భాయి పూలేకు ఘన నివాళులు



సిద్దిపేట, జనవరి 3: మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పులే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు చదువుకోవాలని, సమాజంలో సగం మంది ఉన్న మహిళలు కూడా కీలక భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఆమె జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గౌరవిస్తూ.. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు.

సావిత్రి భాయ్ పులే మార్గదర్శకత్వంలో భారత దేశ మహిళలు ప్రపంచంలోని అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు , మహిళా సంఘాల పటిష్ఠం, కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు.

## టీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్, జనవరి3:సమగ్ర మీడియా సమాచారంతో, దాదాపు నలభై యేండ్లుగా ప్రతి ఏటా జనవరి మొదటి వారంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) సంఘం ఆనవాయితీగా డైరీని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2025 మీడియా డైరీని గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలోని తన ఛాంబర్ లో సమాచార శాఖ కమిషనర్ ఎస్. హరీష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ, ఐజేయు జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కల్యాణి రాములు, కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మోహియుద్దీన్, అనీల్, హెచ్.యూ.జే అధ్యక్ష, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, సమాచార శాఖ కమిషనర్ హరీష్ కు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. విరాహత్ అలీ, కె. రాంనారాయణ లు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అల్లు అర్జున్‌కు బిగ్ రిలీఫ్ - రెగ్యులర్ బెయిల్ మంజూరు

హైదరాబాద్, జనవరి 3: సినీ నటుడు అల్లు అర్జున్ కు బిగ్ రిలీఫ్ లభించింది.. ఆయన దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్ ను విచారించిన నాంపల్లి కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. . సంధ్య థియేటర్ ఘటనలో బన్నీపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.. అదే రోజు ఆయనకు కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది.. అనంతరం బన్నీ పూర్తి బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. ఇరు వైపుల వాదనల విన్న న్యాయమూర్తి కొన్ని కండిషన్ తో బెయిల్ మంజూరు చేశార. రూ. 50 వేలు దరవత్తుతో పాటు ఇద్దరు వ్యక్తుల ష్యూరిటితో బెయిల్ ను మంజూరు చేస్తునట్లు న్యాయస్థానం పేర్కొంది.. విచారణకు పోలీసులకు సహకరించాలని, ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని అల్లు అర్జున్ ను కోర్టు ఆదేశించింది.

## టీజీఎస్పీలో బాక్సింగ్, క్రికెట్ కోచింగ్ సెంటర్ల ఏర్పాటు : డీజీపీ జితేందర్



హైదరాబాద్, జనవరి 3:తెలంగాణ ప్రత్యేక పోలీస్ విభాగంలో ఉత్తమ స్థాయిలో బాక్సింగ్, క్రికెట్ కేంద్రాలను నెలకొల్పాలని యోచిస్తున్నట్లు డీజీపీ జితేందర్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా టీజీఎస్పీ బెటాలియన్లలో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుల్‌ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ మొదటి బెటాలియన్‌లో డీజీపీ జితేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ?. అంతర్జాతీయ స్థాయిలో బాక్సింగ్, క్రికెట్ క్రీడలలో తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని చాటి చెప్పిన బాక్సర్ నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ క్రికెటర్‌లు ప్రస్తుతం టీజీఎస్పీ డీఎస్పీలుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని గుర్తు చేశారు. వారి ఆధ్వర్యంలో నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇచ్చేందుకు టీజీఎస్పీ విభాగంలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తామన్నారు. టీజీఎస్పీ సిబ్బందికి శాంతి భద్రతల పరిరక్షణలోనూ, ఇతర రాష్ట్రాలకు వెళ్లి సేవలు చేసినందున వారికి ఎంతో పేరు ఉందన్నారు. ప్రస్తుతం శిక్షణ పూర్తి చేసుకున్న టీజీఎస్పీ సిబ్బందిని మాదకద్రవ్యాలను అరికట్టేందుకు, సైబర్ నేరాలను నియంత్రించేందుకు కూడా వినియోగిస్తామన్నారు.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4077 మంది టీజీఎస్పీ కానిస్టేబుల్‌లకు శిక్షణ ఇచ్చామని, యూసుఫ్‌గూడ బెటాలియన్‌లో 548 మందికి శిక్షణ పూర్తయిందని తెలిపారు. భారీ స్థాయిలో టీజీఎస్పీ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. ఈ రోజు నుంచి పోలీస్ విభాగంలో చేరుతున్న సిబ్బంది వారి తల్లిదండ్రులు గర్వపడేలా, రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా పని చేయాలని డీజీపీ కోరారు.

టీజీఎస్పీ అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న 4077 కానిస్టేబుల్‌లలో 2746 గ్రాడ్యుయేట్స్ , 596 పోస్ట్ గ్రాడ్యుయేట్స్, 62 మంది ఎక్స్ సర్వీస్‌మెన్లు ఉన్నారని తెలిపారు.

## విచారణకు రండి .. కెటిఆర్‌కు ఎసిబి నోటీస్

హైదరాబాద్, జనవరి 3:ఫార్ములా ఈ–రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 6వ తేదీన విచారణకు హాజరుకావాలని జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్నారు. కేటీఆర్‌తో పాటు ఈ కేసులో ఎ2, ఎ3 గా ఉన్న అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి , లకు కూడా నోటీసులు జారీ చేశారు.

కేటీఆర్ విచారణ పూర్తయిన తర్వాత వారిని విచారించనున్నట్లు సమాచారం.

ఇక ఇదే కేసులో కెటిఆర్ తో పాటు ఇద్దరు నిందితులను విచారణకు రావల్సిందిగా ఈడీ కూడా నోటీస్ లు అందజేసింది.

# అంధుల పాలిట వరప్రసాదం బ్రెయిలీ లిపి

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒక బిలియన్ అంగవైకల్యం ఉన్న అభాగ్యుల ఉన్నారు. వీరిలో దృష్టి లోపం లేదా దోషం ఉన్న వారు జీవితాంతం చీకటిలో బతుకుతూ, పౌర సమాజానికి దూరంగా, పరిమిత కదలికలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంధులు ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ ఉపాధులు, విద్యాభ్యాసం లాంటి కనీస అవసరాలకు దూరంగా బతుకులను ఈడుస్తున్నారు. అంధుల్లో అధిక శాతం పేదరికం, హింస, నిర్లక్ష్యం, దుర్వినియోగం, స్వేచ్ఛ, ఒంటరితనం, పరిమిత సమాచారం, మానవ హక్కుల ఉల్లంఘనలను నిత్యం అనుభవిస్తున్న వారే అధికంగా ఉ ండడం విచారకరం. దృష్టి దోషంతో బాధపడుతున్న వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడం, వారి అభ్యున్నతికి కృషి చేయడం, విద్యావకాశాలు కల్పించడం, ఉద్యోగ ఉ పాధుల్లో వారికి పెద్ద పీట వేయడం లాంటి లక్ష్యాలను

## (04 జనవరి "ప్రపంచ బ్రెయిలీ దినం" సందర్భంగా)

అధిగమించడంతో ఆ వర్గాలకు బ్రెయిలీ లిపి ఒక అద్భుత వరంగా మారడంతో ప్రతి ఏట 04 జనవరిన ప్రపంచ మానవాళి "ప్రపంచ బ్రెయిలీ దినం" ఘనంగా నిర్వహిస్తున్నది. బ్రెయిలీ లిపిని కనుగొన్న అంధ మేధావి "లూయిస్ బ్రెయిలీ" పుట్టిన రోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది.

### బ్రెయిలీ భాష అంటే ఏమిటి ?

అక్షరాలు, అంకెలు, లెక్కలు, సంగీత సంకేతాలు, శాస్త్రీయ సంకేతాలను సూచించడానికి పేపరుపై ఆరు చుక్కలతో రాసిన విలక్షణ లిపిని ఇతర అంధులు తమ చేతి స్పర్శతో చదువుకోగల ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష" అని పిలుస్తున్నాం. 19వ శతాబ్దంలో లూయిస్ బ్రెయిలీ తన 11వ ఏటనే ప్రారంభించిన బ్రెయిలీ లిపిని తొమ్మిదేళ్లు శ్రమించి ఒక నిర్దిష్ట రూపం ఇవ్వడం జరిగినా తను చనిపోయిన తర్వాత మాత్రమే ఈ లిపికి బహుళ ఆదరణ లభించడం ప్రారంభ మైనది. పూర్తి, పాక్షిక అంధులకు అపురూప వరంగా నిలుస్తున్న బ్రెయిలీ లిపిని ఉపయోగించుకున్న అంధులు తమ విద్య, విజ్ఞానం, భావ ప్రకటన స్వేచ్ఛ, అభిప్రాయాల వితరణ, ఉ ద్యోగ ఉపాధులు, సామాజిక సమ్మిళిత అంశాల్లో ముందుకు సాగడం హర్షదాయకం. 04 జనవరి 1809న జన్మించిన లూయిస్ బ్రెయిలీ తన 3వ ఏట జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు దృష్టిని కోల్పోయినప్పటికీ పాఠశాల విద్యను చురుకుగా కొనసాగిస్తూనే అంధులకు ఉపయుక్తం అయ్యే విధంగా ప్రత్యేక లిపిని రూపొందించడం ప్రారంభించారు. అంధులు చదవడం, రాయడానికి ఉపయోగపడుతున్న బ్రెయిలీ లిపి నేటి అంధుల పాఠశాలల ఉపాధ్యాయులకు, అంధ విద్యార్థులకు, తల్లితండ్రులకు, సంరక్షకులకు, శాస్త్ర సాంకేతిక నిపుణులకు ఒక సవాలుగా నిలుస్తున్నది.

### బ్రెయిలీ ఒక లిపి మాత్రమే కాదు, అంధులకు చూపునిచ్చే మార్గదర్శి:

నేడు ప్రపంచవ్యాప్త అంధ వర్గాలకు అద్వితీయ వరంగా మారిన బ్రెయిలీ లిపి నేడు విశ్వవ్యాప్త విద్యాలయాల్లో బోధనలకు ఉపయోగపడడం, వారి అభ్యున్నతికి బాటలు వేయడం, అంధుల చీకటి బతుకుల్లో వెలుగులు నింపడం జరుగుతోంది. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న ఈ ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష లేదా లిపి"గా పిలుచుకోవడం సముచితంగానే కాకుండా బ్రెయిలీ చేసిన కృషికి విలక్షణ గుర్తింపుగా నిలుస్తున్నది. బ్రెయిలీ లిపిని ఆసరాగా చేసుకొని అంధులు పేదరికంలోంచి బయట పడడం, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం, మానవ హక్కులను అనుభవించడం, మేధావులుగా నిలవడం, ఉద్యోగ ఉపాధులు పొందడం నిరంతరం కొనసాగాలని కోరుకుందాం. అంధుల సాధికారతకు పెద్ద పేట వేస్తూ బ్రెయిలీ లిపి చుక్కలతో వారి ముఖాల్లో ఆనందభాష్పాలను దర్శిద్దాం. బ్రెయిలీ జీవితం అంధులకే కాకుండా చూపుగల మనందరికి కూడా దారి దీపం కావాలి, మనకు నిత్య ప్రేరణగా నిలవాలి.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సనాతన ధర్మం యొక్క హృదయానికి ప్రయాణం: మహా కుంభ్ 2025



న్యూఢిల్లీ, జనవరి 3:"మహా కుంభం యొక్క ఖగోళ పందిరి క్రింద మనం గుమిగూడినప్పుడు విశ్వాసం మరియు భక్తి అనే అమృతం మన ఆత్మలను శుద్ధి చేస్తుంది."

ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య, మహా కుంభ్ నగర్‌లోని సెంట్రల్ హాస్పిటల్ ఆశ మరియు చైతన్యం యొక్క కొత్త అధ్యాయానికి నాంది పలికింది. మహా కుంభోత్సవం ప్రారంభానికి ముందు 'గంగా' అనే పేరుగల ఆడపిల్ల పుట్టడం స్వచ్ఛత మరియు పవిత్ర నదుల సారాన్ని సూచిస్తుంది. మరో నవజాత శిశువుతో, 'కుంభ్' అనే పేరుతో, ఈ జననాలు జీవిత వృత్తాన్ని మరియు మహా కుంభ పండుగ యొక్క ఆశీర్వాదాలను కలిగి ఉంటాయి. మహా కుంభం అధికారికంగా ప్రారంభానికి ముందు పనిచేస్తున్న ఈ ఆసుపత్రి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం యొక్క ఖచ్చితమైన సన్నాహాలకు నిదర్శనంగా నిలుస్తుంది. ఆధునిక సౌకర్యాలతో కూడినది, ఇది మహా కుంభం యొక్క పవిత్రతను మానవ సంక్షేమానికి నిబద్ధతతో ప్రతిబింబించేలా, సంప్రదాయాన్ని పురోగతితో మిళితం చేస్తుంది.

మహా కుంభం, సనాతన ధర్మానికి పరాకాష్టగా గౌరవించబడే పండుగ, 2025లో ప్రయాగ్‌రాజ్‌లో దాని వైభవాన్ని ఆవిష్కరించనుంది. "తీర్థయాత్రల రాజు" లేదా తీర్థరాజ్‌గా పిలువబడే ప్రయాగ్‌రాజ్ పురాణాలు, ఆధ్యాత్మికత మరియు చరిత్ర కలయికతో కూడిన నగరం. సనాతన్ సంస్కృతి యొక్క కాలాతీత స్వరూపం. గంగా, యమునా మరియు ఆధ్యాత్మిక సరస్వతీ నదులు కలిసే ఈ పుణ్యభూమి, దైవిక ఆశీర్వాదాలు మరియు మోక్షాన్ని కోరుకునే లక్షలాది మందికి ఆధ్యాత్మిక అయస్కాంతంగా పనిచేస్తుంది. ఇక్కడ, మహా కుంభం ఒక ఖగోళ ప్రయాణంగా మారుతుంది – భక్తి, ధ్యానం మరియు ఆధ్యాత్మికత యొక్క 'త్రివేణి'.

ప్రయాగ్‌రాజ్ ఆధ్యాత్మిక రత్నాలలో సందడిగా ఉ ండే లోక్‌నాథ్ ప్రాంతంలో పూజ్యమైన బాబా లోక్‌నాథ్ మహాదేవ్ ఆలయం ఉంది. కాశీలోని బాబా విశ్వనాథ్ యొక్క 'ప్రతిరూపం' (ప్రతిరూపం) గా గౌరవించబడే బాబా లోకనాథ్ ఆలయం అనాదిగా భక్తి ప్రతిధ్వనులతో నిండి ఉంది. ఈ స్వీయ-వ్యక్త శివ లింగానికి సంబంధించిన ప్రస్తావనలు స్కంద పురాణం మరియు మహాభారతంలో చూడవచ్చు, దాని పురాతన మూలాలను నొక్కి చెబుతాయి. యాత్రికులు బాబా లోక్‌నాథ్ ఆశీర్వాదం పొందడం వల్ల ప్రాపంచిక పోరాటాలు తగ్గుతాయని నమ్ముతారు, మరియు మహా కుంభ్ సమయంలో, వేలాది మంది ఈ పవిత్ర స్థలంలో దైవిక అనుభూతిని పొందుతారని నమ్ముతారు. మదన్ మోహన్ మాలవీయ వంటి ప్రముఖులతో అనుబంధం వల్ల ఆలయ సాంస్కృతిక వారసత్వం మరింత సుసంపన్నమైంది. శివరాత్రి మరియు శక్తివంతమైన హోలీ వేడుకలు దాని ఐకానిక్ శివ బరాత్ ఊరేగింపు ప్రయాగ్‌రాజ్ యొక్క ఆధ్యాత్మిక ఉత్సాహం యొక్క శక్తివంతమైన వస్త్రాన్ని జోడిస్తుంది. నగరం మహా కుంభానికి సిద్ధమవుతున్నప్పుడు, బాబా లోకనాథ్ ఆలయం నిస్సందేహంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు కేంద్ర బిందువు అవుతుంది.

నాగ సన్యాసులు మరియు సాధువులు ఆచారాలు నిర్వహించడానికి, ధ్యానం చేయడానికి మరియు జ్ఞానాన్ని పంచుకోవడానికి సమావేశమైనప్పుడు మహా కుంభ్ యొక్క ఆధ్యాత్మిక నగరం యొక్క అఖారా సెక్టార్ భక్తితో నిండిపోయింది. వాటిలో మహంత్ శ్రావణ్ గిరి, మహంత్ తారా గిరి కథలు ఒక ప్రత్యేకమైన శోభతో ప్రతిధ్వనిస్తాయి. వారి పెంపుడు జంతువులపై వారి గాఢమైన ప్రేమ– లాలీ మరియు సోమ, వరుసగా–సనాతన్ ధర్మం యొక్క కరుణ సారాన్ని హైలైట్ చేస్తుంది, ఇక్కడ ప్రతి జీవిని దైవంగా పరిగణిస్తారు. ప్రాపంచిక సంబంధాలను త్యజించిన ఈ సాధువులు తమ పెంపుడు జంతువులతో అహింసా (అహింస) మరియు షరతులు లేని ప్రేమ యొక్క సూత్రాన్ని కలిగి ఉన్న కుటుంబ బంధాలను కనుగొంటారు. ఇటువంటి కథనాలు సన్యాసుల యొక్క కఠిన జీవితాలను మానవీయంగా మారుస్తాయి మరియు ఆధ్యాత్మికత మరియు ఉనికి యొక్క సాధారణ ఆనందాల మధ్య సమాంతరాలను గీయడం ద్వారా మహా కుంభ్ యొక్క చేరిక యొక్క స్ఫూర్తిని నొక్కి చెబుతాయి.

ప్రశాంతమైన జున్సీ ప్రాంతంలో ఉన్న మహర్షి దుర్వాస ఆశ్రమం ప్రయాగ్‌రాజ్ ఆధ్యాత్మిక ఆకర్షణకు మరో పొరను జోడిస్తుంది. ఈ పురాతన ప్రదేశం, పురాణ ఋషి మహర్షి దుర్వాసతో సంబంధం కలిగి ఉంది, ఇది దైవిక తపస్సు మరియు విమోచన కథలను కలిగి ఉంది. మహర్షి దుర్వాసుని తీవ్రమైన ధ్యానం శివుడిని శాంతింపజేసిందని, అతను విష్ణువు యొక్క సుదర్శన చక్రం యొక్క కోపం నుండి అతనికి రక్షణ కల్పించాడని చెబుతారు. ఋషిచే స్థాపించబడిన శివలింగం 'అభయదాన్' (భయం నుండి విముక్తి) కోరుకునే భక్తులకు ఆశాజ్యోతిగా కొనసాగుతుంది. మహా కుంభానికి సన్నాహకంగా, ఆశ్రమం గణనీయమైన పునరుద్ధరణకు గురైంది, దాని ఎర్ర ఇసుకరాయి ద్వారాలు మరియు మెరుగైన సౌకర్యాలతో యాత్రికులు దాని పవిత్రతలో మునిగిపోయేలా ఆహ్వానిస్తున్నారు. ఇది ప్రయాగ్‌రాజ్‌ను నిర్వచించే పురాణాలు మరియు ఆధ్యాత్మికత మధ్య శాశ్వతమైన బంధాన్ని గుర్తు చేస్తుంది.

# స్టీల్ ఉత్పత్తిలో నాణ్యతను నిర్ధారించడానికి క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్

న్యూఢిల్లీ, జనవరి 3:దేశంలో ఉక్కు ఉత్పత్తిలో నాణ్యతను నిర్ధారించడానికి భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక చర్యలు తీసుకుంటోంది. దేశంలో వినియోగించే ఉక్కు కోసం ప్రమాణాలను రూపొందించడానికి మరియు వాటిని క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (ఖిఅూ)లో చేర్చడానికి చర్యలు తీసుకోబడ్డాయి. ప్రమాణీకరణ అనేది ఉక్కు ఉత్పత్తి కోసం ఏకరీతి లక్షణాలు, పరీక్షా పద్ధతులు మరియు తయారీ ప్రక్రియలను ఏర్పాటు చేయడం. ఇది వివిధ తయారీదారులలో ఉక్కు నాణ్యతలో స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. అటువంటి ఉక్కు ఃమోచే నిర్వచించబడిన ప్రమాణానికి కట్టుబడి ఉండాలి మరియు దేశీయ మరియు విదేశీ తయారీదారులు తయారీకి ఃమో లైసెన్స్ పొందవలసి ఉంటుంది. ఖిఅూని అమలు చేయడం ద్వారా, ప్రభుత్వం నాణ్యమైన ఉత్పత్తిని మాత్రమే సరఫరా చేస్తుంది. ఇప్పటివరకు BIS రూపొందించిన 151 ఉక్కు ప్రమాణాలను QCOలో పొందుపరిచారు మరియు దేశంలో వినియోగించే అన్ని ఉక్కుకు ప్రమాణాలను రూపొందించే లక్ష్యంతో ఈ కసరత్తు కొనసాగుతోంది. ఏదైనా నాణ్యత లేని ఉక్కు సరుకుల సరఫరాను తనిఖీ చేయడానికి ఉక్కు సరుకు దిగుమతి కూడా పరిశీలనకు లోబడి ఉంటుంది.

# ఫులియాలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించనున్న గౌరవనీయ కేంద్ర జౌళి శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్

న్యూఢిల్లీ, జనవరి 3:గౌరవనీయులైన కేంద్ర జౌళి శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ 04.01.2025న ఫులియా కొత్త శాశ్వత క్యాంపస్‌ను ప్రారంభించనున్నారు. చేనేత యొక్క ప్రత్యేక గుర్తింపును కాపాడటానికి మరియు చేనేత పరిశ్రమ యొక్క సాంకేతిక మానవ వనరుల అవసరాలను తీర్చడానికి, భారత ప్రభుత్వం చేనేత కేంద్రీకృత ప్రదేశాలైన సేలం, వారణాసి, "ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ" పేరుతో 06 సాంకేతిక సంస్థలను ఏర్పాటు చేసింది. గౌహతి, జోధ్‌పూర్, బర్గర్ మరియు ఫులియా. ఈ ఆరు ఇన్‌స్టిట్యూట్‌లు ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖలోని డెవలప్‌మెంట్ కమిషనర్ (చేనేత వస్త్రాలు) కార్యాలయం యొక్క పరిపాలనా నియంత్రణలో పనిచేస్తున్నాయి. భారతదేశం యొక్క.

భారత ప్రభుత్వం రూ. 75.95 కోట్లతో విద్యార్థుల అవసరాలను తీర్చే నూతన అత్యాధునిక భవనాన్ని నిర్మించారు. 5.38 ఎకరాల విస్తీర్ణంలో విశాలమైన క్యాంపస్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉ పయోగించి భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ మరియు టెక్స్‌టైల్ టెస్టింగ్ ల్యాబ్, టెక్స్‌టైల్ ప్రాసెసింగ్ ల్యాబ్, ఎలక్ట్రానిక్ జాక్వర్డ్‌తో కూడిన వీవింగ్ ల్యాబ్, జనరల్ ఇంజనీరింగ్ ల్యాబ్ వంటి అన్ని రకాల హ్యాండ్లూమ్ మరియు టెక్స్‌టైల్ ల్యాబ్‌లతో సహా ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. క్యాంపస్ స్టాఫ్ క్వార్టర్స్‌తో నివాస సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. సంపూర్ణ అభ్యాస వాతావరణంతో విద్యార్థుల భద్రతను నిర్ధారించడానికి, బాలురు మరియు బాలికలకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో, గౌరవనీయులైన మంత్రి ఇతర ప్రముఖులతో కలిసి "ఏక్ పెడ్ మా కే నామ్" డ్రైవ్ కింద మొక్కలు నాటారు.

భారతదేశంలోని అన్ని IIHTలో మొదటి 10 ర్యాంక్ హోల్డర్‌లకు మెడల్స్ మరియు మెరిట్ ర్యాంక్ సర్టిఫికేట్‌లను గౌరవనీయులైన కేంద్ర జౌళి శాఖ మంత్రి ప్రదానం చేస్తారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మొత్తం 06 సెంట్రల్ ఐఐహెచ్‌టిల కోసం ఏకీకృత వెబ్‌సైట్‌ను ప్రారంభించడంతో పాటు "కంప్యూటర్-ఎయిడెడ్ ఫిగర్డ్ గ్రాఫ్ డిజైనింగ్ ఫర్ జాక్వర్డ్ వీవింగ్" అనే పుస్తకాన్ని కూడా ఈ సందర్భంగా విడుదల చేస్తారు.

కొత్త క్యాంపస్ ఒక మోడల్ లెర్నింగ్ ప్లేస్‌గా ఉంటుంది మరియు చేనేత మరియు టెక్స్‌టైల్ టెక్నాలజీ రంగంలో అత్యుత్తమ కేంద్రంగా పనిచేస్తుంది మరియు పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్ మరియు సిక్కిం నుండి విద్యార్థుల విద్యా అవసరాలను తీరుస్తుంది. ఇన్‌స్టిట్యూట్ అత్యుత్తమ ఉపాధి అవకాశాలను అందజేస్తున్నందున గ్రామీణ మరియు సెమీ అర్బన్ నేపథ్యానికి చెందిన విద్యార్థులు ఎక్కువ ప్రయోజనం పొందుతారు. ఇంకా, ఈ సంస్థ పనితీరుతో ఫులియా మరియు పరిసర ప్రాంతాల ప్రజల జీవనోపాధి కూడా మెరుగుపడుతుంది.

మన దేశంలోని గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతంలోని లక్షలాది మందికి ఉపాధి కల్పించే అతిపెద్ద మరియు ముఖ్యమైన కుటీర పరిశ్రమలలో చేనేత పరిశ్రమ ఒకటి. ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్, ఈశాన్య ప్రాంత విద్య ఽ అభివృద్ధి మంత్రిత్వ శాఖ, శ్రీ సువేందు అధికారి, ఎమ్మెల్యే మరియు గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకుడు, పశ్చిమ బెంగాల్, శ్రీ జగన్నాథ్ సహా పలువురు ప్రముఖులు హాజరవుతారు. సర్కార్, గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యులు, రాణాఘాట్ నియోజకవర్గం, శ్రీ. పార్థసారథి ఛటర్జీ, గౌరవ ఎమ్మెల్యే, రణఘాట్ నార్త్ వెస్ట్, శ్రీ. బంకిం చంద్ర ఘోష్, గౌరవ ఎమ్మెల్యే, చక్దాహా, శ్రీ. అషిమ్ బిస్వాస్, రణఘాట్ నార్త్ ఈస్ట్, గౌరవ ఎమ్మెల్యే శ్రీ.ఆశిస్ కుమార్ బిస్వాస్, గౌరవ ఎమ్మెల్యే, కృష్ణగంజ్ .బీనా, చేనేత అభివృద్ధి కమిషనర్, జౌళి మంత్రిత్వ శాఖ, ఉనీలబి. భారతదేశం యొక్క.

# 29 విభాగాల్లో 9,000 మంది అథ్లెట్లతో భారతీయ రైల్వే యొక్క విస్తృతమైన మద్దతు

న్యూఢిల్లీ, జనవరి 3:భారతీయ రైల్వేలు దాని క్రీడా విభాగం ద్వారా. రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ (ఖీూఖః), 1928 నుండి దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించడంలో అపారమైన సహకారం అందించింది. హాకీ, అథ్లెటిక్స్ మరియు టెన్నిస్‌లను ప్రోత్సహించడంలో నిరాడంబరమైన ప్రారంభం, ఇప్పుడు ఖీూఖః దేశంలో క్రీడలను ప్రోత్సహించడంలో ముఖ్యమైన సంస్థగా మారింది మరియు ప్రస్తుతం 29 గేమ్‌లను కలిగి ఉంది. విభాగాలు– 18 వ్యక్తిగత గేమ్‌లు ఽ 11 టీమ్ గేమ్‌లు. ఖీూఖః 28 నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్‌లతో అనుబంధంగా ఉంది మరియు జూఎఅ (వరల్డ్ రైల్వేస్ స్పోర్ట్స్ అసోసియేషన్)తో కూడా అనుబంధంగా ఉంది.

భారతీయ రైల్వేలు ఉద్యోగాల ద్వారా భద్రత కల్పించడం ద్వారా గణనీయమైన సంఖ్యలో క్రీడాకారులకు మద్దతునిచ్చాయి. ఇప్పటి వరకు, భారతీయ రైల్వేలో 29 గేమ్ విభాగాల్లో 9000 కంటే ఎక్కువ మంది క్రీడాకారులు ఉన్నారు, వీరిలో 3000 మంది క్రియాశీల క్రీడాకారులు ఉన్నారు.

అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఈవెంట్లలో ఐఆర్ క్రీడాకారుల ప్రదర్శనలు అత్యద్భుతంగా ఉన్నాయి.

2024 సంవత్సరానికి జాతీయ క్రీడా అవార్డులను యువజన వ్యవహారాలు ష్త్ర క్రీడల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రతిష్టాత్మక అర్జున అవార్డు పొందిన 32 మంది ఆటగాళ్లలో ఐదుగురు భారతీయ రైల్వేకు చెందిన వారు కావడం గర్వించదగ్గ విషయం.

ఈ 5 అర్జున అవార్డులతో, భారతీయ రైల్వే బుట్టలో మొత్తం 183 అర్జున, 28 పద్మశ్రీ, 12 ధ్యాన్ చంద్, 13 ద్రోణాచార్య మరియు 9 మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు గ్రహీతలు ఉన్నారు. భారతదేశంలోని సంస్థ. అవార్డు గ్రహీతలు 17 జనవరి 2025న రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి నుండి తమ అవార్డులను అందుకుంటారు.

# దేశంలో చరిత్రను ఢిల్లీ దరిబా నుండి బల్లిమారన్ వరకు లుటియన్స్ నుండి జింఖానా వరకు మాత్రమే చూసే కాలం ఉంది

న్యూఢిల్లీ, జనవరి 3:కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలో 'జమ్మూ కాశ్మీర్ & లడఖ్ త్రూ ది ఏజ్: ఎ విజువల్ నేరేటివ్ ఆఫ్ కంటిన్యూటీస్ అండ్ లింకేజెస్' పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ చైర్మన్ మరియు పుస్తక సంపాదకుడు ప్రొఫెసర్ రఘువేంద్ర తన్వర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నేషనల్ బుక్ ట్రస్ట్ తన తాజా ప్రచురణ ద్వారా వాస్తవాలు మరియు సాక్ష్యాలను అందించడం ద్వారా భారతదేశం గురించి చాలా కాలంగా ఉన్న అపోహలను సమర్థవంతంగా తొలగించిందని, తద్వారా చారిత్రక సత్యాలను స్థాపించిందని కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి తన ప్రసంగంలో ఉద్ఘాటించారు. భారతదేశం అనే అపోహ ఉందని అన్నారు

